

## సమాజ సేవలో ఆర్యవైశ్యుల ముందంజ

### ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ

### జనగామ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ ప్రమోద్ ప్రమాణ స్వీకారం





జనగామ, అక్టోబర్ 27 (రోమింగ్ న్యూస్) : సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అన్నారు. దినదిన అభివృద్ధి చెందుతూ అన్ని రకాల సమస్యలను ఎదుర్కోవడానికి సమాజసేవలో ఇంకా ముందు ఉండడానికి ఆర్య వైశ్యులు రాష్ట్ర వ్యాప్తంగా సంఘటితం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ప్రతి ఒక్కరు మహాసభలో సభ్యత్వం తీసుకొని ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం స్థానిక శామీర్పేట శివారులో గల ఉషోదయ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం లో ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీ నారాయణ పాల్గొని ప్రసంగించారు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య నాయకులు మహిళా నాయకులు కుటుంబ సమేతంగా పాల్గొన్న ఈ వేడుకలో జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున, జిల్లా కన్వీనర్ వంగవీటి అశోక్ కుమార్, స్థానిక నాయకులు పోకల లింగయ్య, పజ్జూరి గోపయ్య, జయహరి, మహంకాళి హరిచంద్రగుప్త, అరు గుల శ్రీనివాస్, మర్యాల అశోక్ తదితరులతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల అధ్యక్షులు, ఆర్యవైశ్య జనగామ జిల్లా మహిళా సభ నాయకులు అనేకమంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు మాట్లాడారు. ఆర్యవైశ్యులంతా ఐకమత్యంతో కృషి చేస్తేనే అభివృద్ధి చెందుతామని సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అనుబంధంగా ఏర్పడిన వివిధ శాఖ లలో జిల్లా వ్యాప్తంగా బాధ్యతలు స్వీకరించిన 256 మంది ప్రమాణ స్వీకారం చేసిన ఈ సందర్భంగా వారిని మహాసభ నాయకులు గౌరవంగా సత్కరించారు.

జనగామ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్

ఆదివారం జరిగిన మహాసభ సందర్భంగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా డాక్టర్ గంగి శెట్టి ప్రమోద్ కుమార్ ప్రమాణస్వీకారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నన్ను జనగామ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అందరు సహకారంతో సమాజ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తృత పరుస్తానని ఆయన అన్నారు జనగామ జిల్లా మహాసభ కార్యదర్శి గా గన్ను నరసిహులు కోశాధికారిగా బెజ్జం భిక్షపతి తో పాటు ఇతర కార్యవర్గం అనేకమంది ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సమాజానికి సేవలు అందిస్తున్న డాక్టర్లు జర్నలిస్టులు ఉద్యోగస్తులు మహిళలు ఇలా వివిధ వర్గాల వారి సేవలను గుర్తిస్తూ పలువురు ప్రముఖులను మహాసభ నాయకులు అభినందిస్తూ సత్కరించారు .

## కేసీఆర్‌సిగ్గుందా?

### డీజీపీకి ఫోన్ చేయడం షేమ్.. షేమ్..

### ఆదిలాబాద్‌ఎమ్మెల్యే పాయల్‌శంకర్

హైదరాబాద్, అక్టోబర్27: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 'రేవ్' ఘటనలో తన కుటుంబాన్ని రక్షించాలంటూ డీజీపీకి ఫోన్ చేసినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని, ఇదే నిజమైతే కేసీఆర్ కు ఇంతకంటే సిగ్గు చేటు మరొకటి లేదని ఆదిలాబాద్ఎమ్మెల్యే పాయల్‌శంకర్ అన్నారు. 10 ఏళ్ల పాలనలో పోలీసు లాఠీల దెబ్బలకు రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు విలవిల్లాడితే కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదన్నారు. ప్రజా సమస్యలపై కొట్లాడిన ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు ఝుళిపించినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? పోడు భూములపై పోరాడిన గిరిజనులపై, గర్భిణీలను జైల్లో వేసినప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? కన్న కొడుకు బినామీ సంస్థ వైఫల్యంవల్లే ఇంటర్మీడియట్ లో ఫెయిలై విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేసీఆర్ ఏనాడూ నోరు మెదపలేదు? సొంత కొడుకు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలోని నేరెళ్ల ఘటనలో దళితులపై పోలీసులు దారుణానికి ఒడిగట్టినప్పుడు ఏనాడూ నోరు మెదపలేదు? ఆనాడు లేవని నోరు... ఇప్పుడెందుకు లేచింది? ఏనాడూ డీజీపికి ఫోన్ చేయని కేసీఆర్ కు తెలంగాణ ప్రజల ప్రాణాలకంటే తన కుటుంబమే ఎక్కువైందా? అని ప్రశ్నించారు. రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకుని, తాగి తందనాలాడితే డీజీపీకి ఫోన్ చేసి మాట్లాడటానికి సిగ్గు లేదా? తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడినని పదేపదే చెప్పుకునే కేసీఆర్ తప్పు చేసిన వాడిని దండించాలని చెప్పకుండా.. తన కుటుంబాన్ని కాపాడాలని డీజీపీకి ఫోన్ చేయడం షేమ్ షేమ్.. అంటూ విమర్శించారు.

## 10 మంది పోలీసులు డిస్మిస్

### ఆర్టికల్ 311(2) (5) ప్రకారం చర్యలు తీసుకున్నట్టు వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 27 ఏక్ పోలీస్ విధానం అమలు కోసం ఆందోళన చేస్తున్న బెటాలియన్ కానిస్టేబుళ్లపై తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కుటుంబసభ్యులతో కలసి ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో శనివారం 39 మంది కానిస్టేబుళ్లపై పోలీస్ శాఖ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. ఆదివారం సెలవురోజు అయినప్పటికీ తమ సహోద్యోగులపై పెట్టిన సస్పెన్షన్ వేటును ఎత్తివేయాలని ఆయా బెటా లియన్ల పరిధిలోని కానిస్టేబుళ్లు మరోసారి ఆందోళన నిర్వహించారు. సోమవారం పచి వాలయ ముట్టడికి కూడా పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లను మరింత భయ బ్రాంతులకు గురిచేసేలా ఆదివారం రాత్రి 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగిస్తూ పోలీసు శాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఆర్టికల్ 311(2)(%ఎ%) ప్రకారం చర్యలు తీసుకున్నట్టు పేర్కొంది. టీజీఎస్పీ ప్రతిష్టను దెబ్బ తీసేలా వీధుల్లో ఆందోళనలు చేపట్టడం వల్లే డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది.

# శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

## జ్యోతిబాపూలే క్రీడలు ప్రారంభించిన ఏసిపి

భువనగిరి, రోమింగ్ న్యూస్: మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల ఉమ్మడి నల్లగొండ జిల్లా 14 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సుగల విద్యార్థులకు క్రీడా పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రారంభమైనాయి ఈ ప్రారంభ వేడుకలలో ముఖ్య అతిథిగా ఏసీపీ కొత్త కిషన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు శారీరిక దారుఢ్యము తోపాటు మానసిక ఉల్లాసాన్ని, పెంపొందిస్తాయి విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులను ఉన్నత శిఖరాలు సాధించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు SOE స్కూల్ principal వీరమల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో పట్టుదల చురుకుదనం పెరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలోSOE వైస్ ప్రిన్సిపాల్ ఝాన్సీ రెడ్డి , హేమీమా దశరథ, కవిత రూపా రెడ్డి మురళి భువన ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలలు కళాశాలల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# బాబోయ్.. అగ్ని ప్రమాదాలు...

### జనగామలో హైదరాబాదులో

### ఘోర అగ్ని ప్రమాదాలు

### కోట్లల్లో ఆస్తి నష్టం

జనగామ అక్టోబర్ 27 (రోమింగ్ న్యూస్) రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు జనగామ జిల్లా కేంద్రం తోపాటు పలుచోట్ల ఆదివారం ఘోర అగ్ని ప్రమాదాలు సంభవించడంతో ప్రజలు ఒకింత భయపడుతున్నారు .


జనగామ జిల్లా కేంద్రంలో బస్టాండ్ రోడ్ నెహ్రూ చౌక్ వద్ద గల విజయ షాపింగ్ మాల్ లో ఆదివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరగడంతో పాటు ఆదివారం రాత్రి హైదరాబాద్ అబిడ్స్ దగ్గర దీపావళి పటాకులు విక్రయించే షాపులలో మరో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది . జనగామ చరిత్రలో ఇదే పెద్ద ఘోర అగ్ని ప్రమాదంగా చెప్పబడుతున్న సంఘటన ఆదివారం ఉదయం విజయ షాపింగ్ మాల్ లో జరిగిన అగ్నిప్రమాదం. ఈ షాపులో సంభవించిన ప్రమాదంలో ఎగిసిన తీవ్రమైన అగ్ని వల్ల ఎగిసిన మంటల వల్ల పక్కనే ఉన్న లక్ష్మీ సారీ సెంటర్ తో పాటు పలు బట్టల దుకాణాలు మరోవైపు ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయము అలాగే పక్కనగల ఇతర పలు దుకాణాలు కొన్ని అగ్నికి ఆహుతి కాగా మరికొన్ని తీవ్రంగా నష్టపోయాయి. విజయ షాపింగ్ మాల్ లక్ష్మీ షాపింగ్ సెంటర్ పక్కపక్కనే గల అన్నదమ్ముల దుకాణాలు, పెద్ద ఎత్తున నిర్వహించే ఈ బట్టల షాపులలో దాదాపు 100 మందికి పైగా పనిచేస్తారని, కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, దీంతో పాటు పక్కనే గల అనేక షాపులు పూర్తిగా దగ్ధం కావడంతో నష్టం కోట్లల్లో ఉంటుందని ప్రాథమికంగా అధికారులు అంచనా వేస్తున్నారు. జనగంలో ఉన్న ఒక్క ఫైర్ ఇంజన్ తో పాటు బోనగిరి, పాలకుర్తి ఘనపూర్ ఆలేరు తదితర ప్రాంతాల నుండి ఆలస్యంగా అయినా సరే చేరుకున్న దాదాపు పది ఫైర్ ఇంజన్ ల కృషి వల్ల దాదాపు ప్రమాదం సంభవించిన 8 గంటల తర్వాత గాని మంటలు అదుపులోకి రాలేదంటే అగ్ని ప్రమాద తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. పెద్ద ఎత్తులో దాదాపు 20 ఫీట్లు కలిగిన షాపు షెటర్ల లోపలికి అగ్నిమాపక సిబ్బంది వెళ్లలేకపోవడం, లోపల భారీ అగ్నికీల లు ఎగిసిపడుతుండడం వల్ల ఏం చేయాలో తోచక చాలాసేపు మంటలను అదుపులోకి తేలేకపోయారు. ఆ తర్వాత ప్రోక్లైన్ల ద్వారా భారీ షట్టర్లను ధ్వంసం చేసిన తర్వాత అగ్నికీలలను ఆర్పడంలో సిబ్బంది కొంత విజయం సాధించి చివరికి చాలాసేపటికి ప్రమాదాన్ని కంట్రోల్లోకి చేస్తున్నప్పటికీ దట్టమైన పోగల నుండి మళ్లీ మళ్లీ మంటలు







లేవడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది. సిల్కు బట్టలు పట్టుచీరలు కాలితే వాటిని తొందరగా ఆర్పలేరని అందుకే మండల నాయకులు తేవడం చాలా గంటలు పట్టిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో పక్క పక్కనే గల బట్టల షాపులలో బట్టలు కాలిపోవడమే కాకుండా, ఆర్ సి సి బిల్డింగ్ మొత్తం మాడి మసి అయిపోయి ఏ క్షణంలో కూలిపోతుందా అన్న దుస్థితికి కాంప్లెక్స్ చేరుకుంది. ఈ సంఘటనతో ప్రజలు భారీగా గుమి కూడడంతో పాటు ఇటు సూర్యాపేట అటు సిద్దిపేట్ ప్రధాన రహదారి కావడంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగినప్పటికీ పోలీసులు రాకపోకలను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదాలకు సరైన కారణాలు తెలియనప్పటికీ సకాలంలో ఫైర్ ఇంజన్లు ఇంకా బాగా పనిచేయాల్సి



ఉండేదని అభిప్రాయం ప్రజల్లో వినిపిస్తుంది. విషయం తెలుసుకున్న పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి , జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున తదితర ఇతర నాయకులు, జనగామ పోలీసు అధికారులు రాజమహేంద్ర నాయక్, పార్థసారథి సిఐ మహేందర్ రెడ్డి తదితరుల తో పాటు ఇతర అధికారులు ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాద సంఘటన ప్రాంతానికి చేరుకొని చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.

మంటలను ఆర్పడంలో కొంతమంది స్థానిక యువకులు కూడా కృషి చేయడం కనిపించింది. ఇది ఇలా ఉండగా మరోవైపు హైదరాబాద్ అబిడ్స్ టపాసుల షాపులో ఆదివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది బొగ్గులకుంట లోని మయూర్ పాన్ షాప్‌కు సమీపంలో ఓ బాణాసంచా దుకాణం లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి.

షాపులో గల పటాకులు అంటుకోవడంతో ఆ మంటలు పక్కన ఉన్న ఒక హోటల్‌కి అలాగే పక్కపక్కనే ఉన్న ఇతర పటాకుల దుకాణాలు కూడా అంటుకుని వంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 4 ఫైరింజన్లతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఐతే.. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అక్కడ మనుషులెవరూ లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదని అంటున్నారు. ఒక 16 ఏళ్ల యువతికి గాయాలయ్యాయని అంటున్నారు. షాప్ ముందు పార్క్ చేసిన పది వాహనాలు పూర్తిగా దగ్ధం అయ్యాయని తెలుస్తుంది. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉంది.

